
# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



సంపుటి : 01 | సంచిక : 122 | వరంగల్ | గురువారం, 22 జనవరి 2026 | పేజీలు : 02






# ఉజ్వాల భవిత మీది.. భరోసా మాది

■ **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**పాలకుర్తి వాణి, జనగామ :** మహిళలు, పిల్లలకు వారి హక్కులు, భద్రత, ఆరోగ్యం, విద్యపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేకంగా రూపొందించిన కార్యక్రమం ఉజ్వల. భవిత మీది - భరోసా మాది అనే నినాదంతో రూపొందించిన ఈ కార్యక్రమాన్ని మొట్టమొదటి సారిగా పాలకుర్తి మండలం గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉజ్వల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ ముఖ్య అతిదులు గా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

**ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలన**

ఈ నెల 23 న ప్రారంభం కానున్న పాలకుర్తి మండల కేంద్రంలోని SLN ఫంక్షన్ హల్ ను బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి ప్రారంభం కోసం జరుగుతున్న పనులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఫంక్షన్ హాల్ ప్రారంబానికి పూర్తి స్థాయిలో పనులు అవ్వాలన్నారు. డెకరేషన్, ప్రోటోకాల్ ప్రకారంగా ఇన్విటేషన్, పెయింటింగ్ తదితర పనులన్నీ పక్కాగా జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకన్న, DRDO పీడీ వసంత, వర్ధన్నపేట ఏసీపీ నరసయ్య, పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి ఎస్సై పవన్ కుమార్, సర్పంచులు మాచర్ల స్వరూప పుల్లయ్య కమ్మగాని విజయ నాగన్న గౌడ్, ఇంజనీరింగ్ మొదలగు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బిల్లుల కోసం బడి తాళం

పాలకుర్తి వాణి, పెద్దవంగర : అప్పులు చేసి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి పనులు చేపడితే, రెండేళ్లుగా ప్రభుత్వం బిల్లులు చెల్లించడంలేదని కాంట్రాక్టర్ బుధవారం నిరసనకు దిగారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని చిన్నవంగర గ్రామ ప్రభుత్వ పాఠశాల ఎంట్రన్స్ గేటుకు తాళం వేశారు. 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 'మన ఊరు-మన బడి' పథకం కింద పాఠశాల మరమ్మతుల కోసం అప్పులు తెచ్చి పనులు పూర్తిచేశామని విద్య కమిటీ చైర్మన్ కొండ శ్రీను తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ బిల్లులు విడుదల కాలేదని వాపోయారు. పనుల కోసం తెచ్చిన అప్పులు తడిసి మోపెడయ్యాయని, తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తాళం వేయడంతో పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆరుబయటే నిరీక్షించాల్సి వచ్చింది. విషయం తెలిసిన వెంటనే ఉపాధ్యాయులు ఎంఈవో శ్రీనివాస్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. స్పందించిన ఆయన సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో కాంట్రాక్టర్ తాళం తీసేశారు.




**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




పాలకుర్తి వాణి
epaper.palakurthivani.com


# దేవాదుల కాలువల పనులు పూర్తి చేయాలి




**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : జనగాం జిల్లా పాలకుర్తి మండలం లోని దేవాదుల ఫోరెల్ పిల్ల కాలువ కొరకు భూసేకరణ జరిగి 8 ఏండ్లు గడుస్తున్న పూర్తి చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న,మండల కార్యదర్శి మాచర్ల సారయ్య లు అన్నారు.బుధవారం పాలకుర్తి మండలంలోని తిరుమలగిరి, ఈరవెన్ను గ్రామాలకు సంబంధించిన దేవాదుల పిల్ల కాలువ అయిన ఫోర్ ఎల్ ను రైతులతో కలిసి సిపిఎం బృందం సందర్శించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న దాదాపు 100 మీటర్లు పొడవైన పరిధిలో ఆగిపోయిన కాలువ స్పాట్ ను అధికారులు ప్రభుత్వం చొరవ తీసుకొని పూర్తి చేయాలన్నారు.రైతులు తమ విలువైన భూములు కోల్పోయారని మిగిలిన పంట భూములకు సాగునీరు అందుతుందని ప్రభుత్వం నిర్ణయించిన ధరతోనే భూములు ఇచ్చారని రైతులు తెలిపారని అన్నారు.కాల్వ పూర్తి చేయుటకు నిర్ణీత సమయం ఉండదా అని వారు ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసం పల్లి నాగయ్య, ఏదునూరి మాదార్, నాయకులు తాటికాయల జానీ, రైతులు ఉప్పునూతల గట్టుమల్లు, మట్ట అనిల్, కౌడగాని సుధాకర్, ఈర్ల నరసయ్య, నక్క అంజయ్య, ఉప్పునూతల అంజయ్య, ఈర్ల ప్రవీణ్, నక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

**పాలకుర్తి వాణి, పెద్దవంగర** : మండలంలో వ్యవసాయ శాఖ కార్యాలయం నందు వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా వ్యవసాయ పరికరాలు మరియు పనిముట్లు 50 శాతం సబ్సిడీతో లభించునని వ్యవసాయ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సబ్సిడీలో భాగంగా వ్యవసాయ పరికరాలైన రోటవేటర్లు, బ్యాటరీ, పవర్ స్ప్రేయర్లు, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్, డిస్క్ హారో, బండ్ ఫార్మర్, పవర్ విడర్,, బ్రష్ కట్టర్ కలవనీ కావలసిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక ఫోటో, వ్యవసాయ యాంత్రికరణ అప్లికేషన్ ఫామ్ జత చేసి మండల వ్యవసాయ అధికారి కార్యాలయం పెద్దవంగర రైతు వేదిక నందు సంప్రదించగలరనీ కోరారు.

# కారు ద్విచక్ర వాహనం ఢీ

**పాలకుర్తి వాణి, పెద్దవంగర**: కారు ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటన మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే తొర్రూర్ నుంచి తిరుమలగిరి వైపుకు వెళ్తున్న ద్విచక్ర వాహనన్నీ హైదరాబాదు నుంచి తొర్రూర్ వైపుకి వెళ్తున్న కారు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులకు తలకు కాళ్లకు చేతులకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన క్షతగాత్రులు కొడకండ్ల మండలం రంగపురం గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. చికిత్స కోసం తొర్రూర్ లోని ఆసుపత్రికి తరలించారు.

## టీపీటీఎఫ్ క్యాలెండర్

# ఆవిష్కరణ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్** : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ పాలకుర్తి మండల శాఖ 2026 సంవత్సర క్యాలెండర్ మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నరసయ్య, పాలకుర్తి కాంప్లెక్స్ హెడ్మాస్టర్, పి. శోభారాణి, సంయుక్తంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ మాట్లాడుతూ పి.ఆర్.సిని వెంటనే అమలు చేయాలని,పెండింగ్ బిల్లు లు,డిఏలు, హెల్త్ కార్డులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు, ఉపేందర్, శ్రీనివాసులు, దయాకర్ రెడ్డి, సంపత్ కుమార్, యాకూబ్ పాషా, భాస్కర్, ప్రధాన కార్యదర్శి వెంకట్ నర్సయ్య, శేషగిరిరావు,బుచ్చన్న పాల్గొన్నారు.




# విజేతలకు షీల్డ్ ల ప్రదానం

**పాలకుర్తి వాణి, కొడకండ్ల** : జనగాం జిల్లా కొడకండ్ల మండలం కడగుట్ట తండాలో జిల్లాస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు బుధవారం ముగిసాయి. ఈ సందర్భంగా కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు దారవాత్ సురేష్నాయక్ ముఖ్య తిదీ గా హాజరై విజేతలు బహుమతులు అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ క్రీడోత్సవాలు యువతను క్రీడల వైపు ఆకర్షించడంలో విశేషంగా నిలిచాయన్నారు.కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, స్థానిక సర్పంచ్ యాకుబ్ నాయక్, AMC డైరెక్టర్ నాగరాజు వీర్య నాయక్, రవీందర్ సతీష్, యువజన సంఘ నాయకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

## ఎంపీ కడియం కావ్య

**పాలకుర్తి వాణి, స్టేషన్ఘన్పూర్** : జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్. కన్వెన్షన్లో ఏర్పాటు చేసిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ అభివృద్ధి కోసం, అవినీతిరహిత పాలన కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలోని 18 వార్డులకు గాను ప్రతి వార్డుకు వార్డు కమిటీలను, పరిశీలకులను నియమించి ఎన్నికల ప్రచార బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు ఐలయ్య, శివకుమార్, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, బెలిదే వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు, వార్డు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ విల్ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : పాలకుర్తి మండలం లోని శాతాపురం గ్రామంలో బుధవారం ఫ్రీ విల్ సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు కొడిశాల వినయ్, సంస్థ అడ్వైజర్ కొడిశాల బాబు మాట్లాడుతూ పేదలకు వృద్ధులకు సేవ చేయడమే మా సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. శాతాపురం సర్పంచ్ లోనే శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకు ఫ్రీ విల్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పసులాది యాకయ్య, ఫ్రీ వీల్ సంస్థ ప్రధాన కార్యదర్శి కొడిశాల పవన్ కళ్యాణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కసిరబోయిన కృష్ణమూర్తి, నాయకులు బొందుగుల కొండయ్య, తోడేటి చిన్న యాదయ్య, కసరబోయిన నరేష్, రావుల భాస్కర్, బీరెల్లి నరసయ్య, కంజర్ల ప్రవీణ్ లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉచిత దుస్తులు పంపిణీ



**పాలకుర్తి వాణి, తరిగొప్పుల** : జనగాం జిల్లా తరిగొప్పుల మండలంలోని బొత్తల పర్రె గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ భూక్య రవి ఆధ్వర్యంలో బుధవారం చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ స్థాయి నుంచే పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు, మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి, విద్యాభ్యాసానికి అంగన్వాడీ కేంద్రాలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవి, ఉప సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341